శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## వైసిపి పాలనలో రైతే రాజు : కాకాణి



**పొదలకూరు ఆగష్టు 26 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతన్నలు రారాజులుగా వెలుగొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులోని ఆర్‌అండ్‌బి విశ్రాంతి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు బిందు సేద్య పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులను తాము అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డిప్ ఇరిగేషన్ పరికరాల పంపిణీ వేగవంతగా సాగుతుందని అన్నారు. రాబోయే రాజులలో రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఉద్యానవన పంటలకు బిందు సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిదులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని కలిసిన రైతులు



**నెల్లూరు సిటీ, ఆగష్టు 26, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేద రైతులు కలిశారు. ఈ సందర్భంగా భూసేకరణ పరిహారం బకాయిపై వినతిపత్రం అందజేశారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరికొందరు రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ప్రభుత్వంతో మాట్లాడి తమకు పరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పందించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సెప్టెంబర్ 9న లోక్ అదాలత్


**ఉదయగిరి ఆగష్టు 26 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ జె అంజయ్య పోలీసు ఉన్నతాధికారులతో శనివారం కోర్టు ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సెప్టెంబర్ 9 వ తేది లోక్ అదాలత్ ద్వారా క్షణికావేశంలో జరిగిన కేసులను రాజీపడి ఇరువర్గాల సమ్మతితో పరిష్కారం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి.గిరిబాబు, ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూరు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆర్‌డీటీ కాలనీని పరిశీలించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 26, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 24వ డివిజన్ ఆర్‌డీటీ కాలనీలోని ఏరియాలను కమీషనర్ వికాస్ మర్మత్ శనివారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. కాలనీ రాకపోకలకు అవసరమైన రోడ్డు నిర్మాణం, విద్యుత్ దీపాలు, డ్రైను కాలువలను త్వరితగతిన ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా కాలనీ ప్రజలకు అవసరమైన ఆధార్, రేషన్, ఓటరు దృవీకరణ పత్రాలను అందించేందుకు స్థానికంగా ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని కమీషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెంచలస్వామిని దర్శించుకున్న శ్రీకాళహస్తి ఎమ్మేల్యే దంపతులు



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు26ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని శనివారం తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యం మధుసూధన్ రెడ్డి వారి ధర్మపత్తిన శ్రీవాణిలు స్వామి వారిని దర్శించుకున్నారు. కోనకు వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, అర్చక స్వాములువారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు, శ్రీ అధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారి ఆలయాలలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్థానమండపంలో వేదపందితులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి చిత్రపటాన్ని తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. వీరి వెంట ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి వున్నారు.

## 10వ డివిజన్లో గడపగడపకు మన ప్రభుత్వం



**నెల్లూరు సిటీ, ఆగష్టు 26, ప్రభాతవార్త** నెల్లూరు నగరం 10వ డివిజన్ సరస్వతి నగర్, బాబు గిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం 157వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 79 సెక్రటేరియట్‌లలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రతి ఒక్కరితో ప్రతి వీధి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్‌కుమార్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరునికి వెండి జటాజూపం బహురకణ



**సంగం ఆగష్టు 26 ప్రభాతవార్త** సంగమేశ్వ రాల యానికి ఆరు లక్షల రూపాయల విలువైన అయిదున్నర కేజిల వెండి జటాజూపంను సమర్పిం చారు. సంగం బ్యారేజి కాంట్రాక్టర్ ఆదాల వంశీకృష్ణారెడ్డి దంపతులు స్వామి వారికి ఈ జటా జూపంను బహుకరించారు. ఆదాల వంశీకృష్ణారెడ్డి దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

# దాత చేసే ప్రతి రూపాయి సేవకు వినియోగం



**ఆత్మకూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** తాము పుట్టిన ఊరికి, తమ సమీప గ్రామానికి ఓ అభివృద్ధి పనికి దాత చేసే ప్రతి రూపాయి సేవకు వినియోగిస్తే మరిన్ని గ్రామాలు అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందని , దీనికోసం ఏర్పాటుచేసిన ఎడిఎఫ్ ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు జిలా లప్రభుత్వ వైద్యశాలలో సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి నిర్వహిస్తున్న నిత్యన్నదానం కోసం ఏర్పాటు చేసిన శాశ్వత భవనాన్ని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంచి పరమేశ్వరరెడ్డి అన్నదాన శాశ్వత భవన నిర్మాణానికి ఎవరిని ఆహ్వానించాలని ఆలోచిస్తున్న సమయంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించాలని సూచించామన్నారు. కంచి పరమేశ్వరెడ్డి నిత్యాన్నదానం చేస్తే వేమిరెడ్డి ఆత్మకూరు పరిధిలో 23వాటర్‌ప్లాంట్లు, జిల్లాలో 110ప్లాంట్లు ఏర్పాటు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తారన్నారు. ఇటీవల బెంగుళూరు చాప్టర్ ఎడిఎఫ్ ప్రారంభోత్సవ సమయంలో మన నియోజకవర్గానికి చెందిన పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ నెలవారీ జీతాలనుండి ఎడిఎఫ్‌కు ప్రతినెల నగదు అందజేస్తామని, అవసరమైన అభివృద్ధి పనులు చేయాలని సూచించారన్నారు. నిత్యన్నదాన భవాన్ని ఏర్పాటు చేసిన కంచి పరమేశ్వరరెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు.

వైసిపి కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాటాలతూ ఆకలిఅయిన వారికి అన్నం విలువ తెలుస్తుందని, అలాంటి వారిలో శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వర్‌రెడ్డి ఒకరన్నారు. సొంత ఊరికి ఏదైనా చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు వారి సహాయకులకు ఉచిత భోజన వసతి కి శాశ్వత భవనం ఏర్పాటు చేయడం కంచిపరమేశ్వరరెడ్డి గొప్పతనమన్నారు. రోజరకు 700నుండి800మంది ఆకలి తీర్చడం ఎంతో మంచి విషయమన్నారు. భవిష్యత్తులో ఈకార్యక్రమం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, పార్టీ జిల్లా కమిటీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు , ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్, సిచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 26, ప్రభాతవార్త** జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, ఏపీఎస్‌పీడీసీఎల్, నగర పాలక సంస్థ అధికారులతో స్థానిక వెంకటేశ్వరపురంలోని లేఅవుట్‌ను కమీషనర్ శనివారం పరిశీలించారు. జగనన్న కాలనీ లేఅవుట్లలో అవసరమైన మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవెలింగ్ పనులు, పెయింటింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమీషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మాణం పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకం ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించి, ఫినిషింగ్ పనులను పూర్తి చేయాలని, త్వరితగతిన గృహాలను లబ్దిదారులకు అప్పగించాలని కమీషనర్ సూచించారు. అదే విధంగా స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కమీషనర్ సూచించారు. విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, మంచినీరు. డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం, ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం, మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమీషనర్ తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**ఆత్మకూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ పోలు బోయిన రూప్‌కుమార్ యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్‌లతో కలసి శనివారం ముగింపు సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సుమారు 10వేల గృహాల్లోని ప్రజలను స్వయంగా కలసి వారికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోపాటు సమస్యలను తెలుసుకున్నామన్నారు. 23వార్డుల పరిధిలో కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు , కార్యకర్తలు అందరూ తన వెంట నడిచి ప్రతి ఇంట్లో సమస్యలను తెలుసుకునేందుకు వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకునే వీలు కలిగిందన్నారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వివ రించారు. ఆత్మకూరు మున్సిపాల్టీలో జనాభా 31,652మంది ఉన్నారని ఇంకా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో లేఅవుట్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని , ఇందుకోసం భవిష్యత్తు ముందే ఆలోచించి అనుమతులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న సంక్షేమ పథకాలు 15,331 మంది లబ్ధిదారులకు అందాయన్నారు. సంక్షేమ పథకాల రూపంలో 61.78 కోట్లు ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. అభివృద్ధి పనుల కింద మరో 19.90కోట్ల రూపాయల నిధులు ఇప్పటివరకు ఖర్చుచేశారన్నారు. మరో 12కోట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని త్వరలోనే మంజూరు చేస్తారన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు వాలంటీర్లను త్వరలోనే నియమించి వార్డు పరిధిలో ఇంకా అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి , ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపల్ పరిధిలో డిజిటల్ క్లాస్‌రూం ఏర్పాటు కోసం 40లక్షలు, ఇతర అభివృద్ధి పనుల కోసం 60లక్షల రూపాయలను సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు జొన్నలగడ్డ పద్మావతి అందజేశారని, తాను పుట్టిన ఆత్మకూరు నియోజకవర్గం కోసం ఈ విధంగా ఎడిఎఫ్ ద్వారా నిధులు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా మూడు కమ్యూనిటీ హాల్స్, పార్కు, ఆత్మకూరు చెరువు అభివృద్ధి, ఆర్ఒ వాటర్ ప్లాంట్, శ్మశానవాటికల అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, రానున్న ఎన్నికల్లో వైసిపి గెలిచే పది స్థానాల్లో ఆత్మకూరు తప్పకు ఒటుందని అందరి సహకారంతోపాటు బాధ్యతలను తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు



**కావలి, ఆగష్టు 26 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరూ సంక్షేమ పథకాలు అందుకుంటూ ఎంతో సంతోషంగా వున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 30వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ కనమర్లపూడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కనమర్లపూడి నారాయణ, వార్డు ప్రజలు మేళతాళాలతో, భారీ బాణాసంచాలతో, పూలవర్షం కురిపిస్తూ భారీస్వాగతం పలికారు. గీతామందిరంలో అర్చకులు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని వేదమంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పట్టారు. దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 30వ వార్డులో ఎక్కువ శాతం వ్యాపారస్తులు వున్నందున వారికి డ్రైన్లు, రోడ్లు, వీధి దీపాలు, వాటర్, శానిటరీ సమస్యలు త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో పెద్దగా సమస్యలు లేవని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. కావలి పట్టణం, నియోజకవర్గంలోని వ్యాపారస్తులకు జగనన్న ప్రభుత్వం ఎల్లవేళలా అండగా వుంటుందన్నారు. ఇక్కడ వ్యాపారస్తులకు ఏ సమస్య వచ్చినా మీ వార్డు ఇన్‌చార్జ్ కనమర్లపూడి నారాయణకు గానీ నాకు గానీ తెలియజేయాలన్నారు. ఈ వార్డు ప్రజలను చూస్తుంటే జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా వున్నారనిపిస్తుందన్నారు. ఇంత ఆదరాభిమానం చూపిన 30వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, కనపర్తి రాజశేఖర్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, ఈతముక్కల బాలమురళిరెడ్డి, తిరివీధి ప్రసాద్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, నల్లూరు వెంకట రమేష్, షేక్ షాహుల్, పందిటి కామరాజు, నాగాచారి, గుడ్లూరు మాల్యాద్రి, దేగా రామయ్య, సున్నా మురళి, గుర్రం వెంకటేశ్వర్లు, పుల్లా శ్రీనివాసులరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## శనివారం మాలకొండ ఆదాయం రూ.11.5లక్షలు



**వలేటివారిపాలెం ఆగష్టు 26, ప్రభాతవార్త** మండ లంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా స్వామివారికి రూ.11, 48,729లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,550లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ. 29,880లు, వివాహాల నిర్వహణ వలన రూ .15.000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ. 61,000 లు, వాహనపూజల వలన రూ .6,180 లు, ప్రత్యేకదర్శనం రూ.3,73,400లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.820లు, రూముల అద్దెలు రూ.34,960లు, కవర్లు అమ్మకం వలన రూ.11,400లు, అన్నదానం నిమిత్తం రూ.3,48, 589లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,47,300లు, విరాళాలు వలన రూ.12,650 లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును, కందుకూరు డీఎస్పీ కె.రామచంద్రన్, సీఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్‌లు శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## అవ్వాతాతలకు వరం వైఎస్ఆర్ కంటి వెలుగు



**సంగం ఆగష్టు 26 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కంటి వెలుగు ఆద్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి నెల్లూరు వారి సౌజన్యంతో, కమ్యూనిటీ పారామెడికల్స్ అండ్ ప్రైమరీహెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అంజని ప్రథమ చికిత్సాలయం సహకారంతో దువ్వూరు గ్రామం నందు శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న ఆప్తమాలజిస్టు ప్రవీణ్ మాట్లాడుతు వైఎస్ఆర్ కంటి వెలుగు అవ్వాతాతలకు వరం లాంటిదని అన్నారు. వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద దువ్వూరు గ్రామంలోని అందరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేయడం జరిగిందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం ఇచ్చే పథకాలను ఉపయోగించుకొని శాశ్వతంగా అందత్వాన్ని దూరం చేసుకోవాలని ఆయన కోరారు. శుక్లాలు, రెటినా పరీక్షలు నిర వ్వహించి అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో అంజనీ ప్రథమచికిత్సాలయం వ్యవస్థాపకులు మాలకొండ శ్రీహరిబాబు, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి పిఆర్ఒ విజయ్‌బాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



**సైదాపురం ఆగష్టు 26 ప్రభాతవార్త** రాష్టంలో ప్రజా సంక్షేమమే ద్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజవకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతేగుంట గ్రామ సచివాలయం పరిధిలో శనివారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటికి వెళితు ఆయా కుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటు ప్రభుత్వ ద్వారా పొందిన సంక్షేమపథకాలు గురించి వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లేట్ అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్టంలో అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ శివారెడ్డి, సొసైటీ అద్యక్షులు శివకుమార్ , నాయకులు నంది మండలం అభిరాజు, రాంగోపాల్‌రెడ్డి, హరినాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులురాజు, శేఖర్‌నాయుడు, వరప్రసాద్‌రాజు, మాలకొండారెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## గంబూషియా చేపలను వదిలిన వైద్యాధికారులు



**ఉదయగిరి ఆగష్టు 26 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్‌యూనిట్ పరిధిలోని బాలాజి నగర్‌లో శుక్రవారం నాడు కీటక జనిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నీరు నిలువ వున్న ప్రాంతాలలో గంబూషియా చేపలను రిలేజి చేయడం జరిగిందని ,జిల్లా మల్లేరియా అధికారి ఇ.హుసేన్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమం చేపట్టిన్నట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఎస్.జి నౌషద్‌బాబు తెలియజేశారు. వీటి వలన కీటక వ్యాధులైన మలేరియా ,డ్యెంగు, చికిన్ గున్యా, ఫైలేరియా తదితర వా ్యధులు బారిన పడకుండా దోమలను లార్వా దశలను గంబూషి చేపలు లార్వాను ఆహారంగా తినేస్తాయని తెలిపారు. తద్వారా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చూడవచ్చునని నౌషద్ బాబు తెలిపారు సుబ్బయ్య, హెచ్ఇ శ్రీనివాసులు, రబ్బానీ, నూర్జహాన్, ఆశాకార్యకర్తలు, పాలో ్గన్నారు.

## పోలీసులు చెప్పేది ప్రజల మంచికే అన్న విషయం గుర్తించండి



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** ఆటోలలో ఓవర్ లోడు ఎక్కిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వీరప్రతాప్ ఆటోవాలాలను హెచ్చరించారు. శనివారం బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పలు సెంటర్లలో ఆటోవాలలకు ఆయన అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పి ఆదేశానుసారం ఆటోలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. ఆటోలలో వేలాడుతు వెళ్లినా, ఓవర్‌లోడుతో వెళ్లిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి ఎవ్వరైనా వాహనాలు నడిపితే వారిపైన కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు అప్రమత్తతో మెలిగాలని...... పోలీసులు చెప్పేది మన మంచికే అన్న కోణంలో ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలన్ని ప్రమాదాలు జరగకుండా నివారించాలన్న ద్యేయంతో జిల్లా అధికారుల ఆదేశానుసారం చేస్తున్నామని ఆయన చెప్పారు.
వాహనాలు నడిపేటప్పుడు ఒక్కసారి కుటుంబాలను గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రమాదాలు అరికట్టేందుకు సహకరించాలని ఆటోవాలలకు ఆయనన కోరారు.
ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## విశ్రాంతి ఉద్యోగి మృతి




**ఉదయగిరి ఆగష్టు 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహసిల్దారు కార్యాలయం ఆవరణంలో విశ్రాంత విఆర్ఒ తిరుపతి మృతి చెందారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబీకులు దగ్గ్గర లేకపోవడంతో తహసిల్దారు కార్యాలయానికి వచ్చే వారికి అర్జీలు వ్రాస్తు జీవనం సాగించే వాడు. అనారోగ్య కారణాల వల్ల అతను మృతి చెందినట్లు తహసిల్దారు జగదీష్ బాబు తెలిపారు.

## బాబు షూరిటీ...భవిష్యత్‌కు గ్యారెంటీ సమావేశంలో మాలేపాటి



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం బాబు షూరిటీ...భవిష్యత్‌కు గ్యారెంటీ అనే దానిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. బాబు షూరిటీ...భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై చంద్రబాబునాయుడు దిశనిర్దేశం చేశారని మాలేపాటి తెలిపారు.

## 48వ సారి రక్తదానం చేసిన తాటికొండ నవీన్



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** మథర్ థెరిస్సా జయంతి సందర్బంగా లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండాపురం మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ శనివారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 48వ సారి రక్తదానం చేసి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్బంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ 48వ సారి రక్తదానం చేసిన తాటికొండ నవీన్‌ను అభినందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ నోబెల్ అవార్డు గ్రహిత మథర్ థెరిస్సా తన జీవితాంతం వృద్దులకు, దివ్యాంగులకు, నిర్భాగ్యులకు సేవ చేశారన్నారు. అత్యుత్తమైన నోబెల్ అవార్డు, భారతరత్న, పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న మథర్ థెరిస్సా జయంతి సందర్బంగా ఒక బాధ్యతగా రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి వేణుగోపాల్, ఎస్ఐఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షాజీద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పద్మ, శేషమ్మ, వల్లూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించండి



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** అంగన్‌వాడీ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అంగన్‌వాడీ వర్కర్లు విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు శనివారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా అంగన్‌వాడీ వర్కర్లు మాట్లాడారు. అంగన్‌వాడీలకు ఉ ద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూ టీ అమలు చేయాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేకసార్లు పెంచారని కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మా వేతనాలు పెంచలేదన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణా రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని మన ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. తెలంగాణాలో వర్కర్లకు 13,650, హెల్పర్, మినీ వర్కర్లకు 7,800 రూపాయలు వేతనం ఇస్తున్నారన్నారు. కానీ మన రాష్టంలో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచలే దన్నారు. అందరికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్‌వాడీ వర్కర్లకు ఇవ్వడం లేదన్నారు. అంగన్ వాడీ సెంటర్ల నిర్వహణకు అంగన్‌వాడీలు పెట్టుబడులు పెట్టాల్సి న పరిస్థితి నెలకొనిందన్నారు. ప్రతి నెల 5వ తేదిన జీతాల బిల్లులు ఇవ్వాలన్నారు. 2017 నుండి డిఎ బిల్లులు ఇవ్వలేదన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. 300 జనాభా దాటిన అంగన్‌వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చా లన్నారు. పిల్లలకు యూనిఫామ్, అమ్మఒడి అమలు చేయాలన్నారు. 2022లో పరీక్ష రాసి పెండింగ్‌లో వున్న గ్రేడ్ 2 సూపర్‌వైజర్ల పోస్టులో మిగిలిన 164 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు విజయలత, రమాదేవి, సుశీల, శివలీల, కామేశ్వరి, జ్యోతి, దీనకుమారి తదితరులు పాల్గొన్నారు.

## యనమదలలో రీసర్వేపై గ్రామసభ



చేజర్ల, ఆగస్ట్26, ప్రభాతవార్త :చేజర్ల మండలం యనమదల గ్రామ సచివాలయంలో తహసిల్దార్ పి.విజయ్ ఆధ్వర్యంలో శనివారం రీసర్వేపై గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా రీసర్వే సోమవారం నుండి గ్రామంలో ప్రారంభమవుతుందన్నారు. రీసర్వే జరుగుతున్నప్పుడు రైతులకు సంబంధించిన భూముల వివరాలను అధికారులకు ఇవ్వాలని సూచించారు. రీసర్వేపారదర్శకంగా జరిగే విధంగా చూస్తామన్నారు. రైతులందరూ సహకరించాలని కోరారు. గ్రామసచివాల యంలో పలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు సంబంధించిన అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశిం చారు. సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఆర్ధికసాయం



వింజమూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త: వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని చంద్రపడియ, బుక్కాపురం గ్రామాల్లో అనారోగ్యం తో బాధపడుతున్న పలు కుటుంబాలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ బాధితులకు శనివారం ఆర్థికసాయమందించారు. పక్షవాతంతో బాధపడుతున్న గంగపట్ల సుధాకర్‌ను పరామర్శించి 10వేలు, ఫిట్స్‌తో బాధపడుతున్న జ్యోతి మనస్వినికి 10వేలు, పల్లా నాగార్జునకు 5వేలు, సుగమంచి శ్రీనివాసులుకు 5వేలు, గంగపట్ల కాంతమ్మకు 5వేలు, గంగపట్ల వెంగయ్యకు 5వేల రూపాయలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఎన్‌టిఆర్ సంజీవిని రథం ద్వారా ప్రతి గ్రామంలో సూపర్‌స్పెషాల్టీ వైద్యఆరోగ్యసేవలను అందిస్తున్నా మన్నారు. ప్రస్తుతం చంద్రపడియలోని భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమసమీపంలోని కమ్యూనిటీ హాల్‌వద్ద వైద ్యశిబిరం నిర్వహించి రోగనిర్ధారణ పరిక్షలు, ఉచితంగా మందులను అందించారు . మండలకేంద్రంలో మహిళలు స్వయంశక్తితో అభివృద్ధి చెందాలని టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణా తరగతులను నిర్వహించి వారికి సర్టిఫికేట్లు అందించామన్నారు. ఈకార్యక్రమంలో మన్నెం మధు, వేమూరి దొరస్వామినాయుడు, కొంపల్లి వెంకటనారాయణ, బిల్లుపాటి వెంకయ్య, మేదరమెట్ల మహేష్, పల్లా పుల్లయ్య, నారాయణ, వేమూరి పెదమస్తానయ్య, మక్కిన తిరుపతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లిపాడు టీడీపీలో నుంచి వైకాపాలోకి వలసలు
## ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



**ఇందుకూరుపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త** మండలంలోని పల్లిపాడు గ్రామం నుంచి శనివారం టీడీపీ పార్టీకి చెందిన 100మంది ఆ పార్టీకి రాజీనామ చేసి నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే నలపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం కమిటీ అధ్యక్షులు నల్లపురెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేతలు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైకాపా నేతలు పాల్గొన్నారు.

## ఎంపీ ఆదాల సమక్షంలో వైసీపీలో 100మంది చేరిక



**నెల్లూరు సిటీ, ఆగష్టు 26, ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శనివారం వం దమంది వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ పార్టీలో తనకు మ ద్దతుగా చేరిన వారికి అండగా ఉంటామని భరో సా ఇచ్చారు. వైసీపీ అమలు చేస్తున్న సంకే ్షమ పథకాలు నచ్చి తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికి అన్ని సందర్భాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. విజయ డెయిరి చైర్మన్ రంగారెడ్డి, వైసీపీ నేతలు పిండి సురేష్, ఆసిఫ్, పాలకీర్తి రవి, యేసు నాయుడు, నవీన్ ప్రసాద్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డికి పితృవియోగం



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త** మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీలో పెద్ద రైతు కుటుంబంగా పేరొందుతున్న కావల్‌రెడ్డి అంటే జిల్లాలో తెలియని వారులేరు. వారి సోదరులలో ఒకరైనా కావల్‌రెడ్డి వెంకట సుబ్బారెడ్డి(78) ఇప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత, మంత్రి ముఖ్య అనుచరుడు కావల్‌రెడ్డి రంగారెడ్డి తండ్రి శనివారం ఉదయం 7.45గంటలకు అనారోగ్యంతో హఠాత్తుగా పరమపదించారు. ఆదివారం సాయంత్రం 3గంటలకు కొత్తకోడూరు గ్రామంలో అంత్యక్రియలు జరుగును.

## వెంకటాచలంలో సంబరాలు

**వెంకటాచలం ఆగస్టు 26 ప్రభాతవార్త** వెంకటాచలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. వెంకటాచలం బీసి నాయకుడు మాజీ జడ్పిటిసి సభ్యులు మందల వెంకటశేషయ్యకు జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడిగా నియమించడంతో వెంకటాచలంలోని అయన అబీమానులు వైయస్ఆర్‌సిపి నాయకుడు పెద్ద సంఖ్యలో శేషయ్య నివానికి చేరుకోని శాలువతో పుష్ప గుంచాంతో సన్మానించారు. సాయంత్ర వెంకటాచలం యువత సర్వేపల్లి రోడ్డు వద్ద కేక్ కట్ చేసి పలువురు నాయకులు కార్యకర్తలు శాలువతో పుష్ప స్చఆలతో ఘనంగా సన్మానించారు. మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి నాయకత్వంలో వైసిపి పార్టీ బలోపేతానికి సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణిని హ్యాట్రిక్ సాదించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**చేజర్ల, ఆగస్ట్26, ప్రభాతవార్త** చేజర్ల మండలం తిరుపతినా యుడుపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో పరుచూరి రవి సుధా (48) శనివారం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్ప డ్డాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి నట్లు సమాచారం . తన సొంత ఆటోలో అటవీ ప్రాంతానికి వచ్చి ఓచెట్టుకు తాడు భిగించి ఉరేసుకొని ఆత్మహత్యకు పా ల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి . తిరుపతినాయుడుపల్లి చెందిన పర్చూరు రవిసుధా తన మొదటి భార్యతో గత మూడు నెలల క్రితం విడాకులు తీసు కున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. పిల్లలు తమ అమ్మతో ఉంటున్నారు. ఈనేపథ్యంలో రవిసుధా నెల్లూరులోని బుజబు జ నెల్లూరులో నివాసం ఉంటున్నాడు. తిరుపతినా యు డుప ల్లిలో ఒక ఎకరం నిమ్మచెట్లు వేసి ఉన్నాడు. తోటపల్లి గూడూరుమండలం వరిగొండ గ్రామానికి చెందిన ఓ మహిళతో రవిసుధా సహజీవనం చేస్తున్నాడు. ఈక్రమంలో తన సొంత గ్రామం అయిన తిరుపతినాయుడుపల్లికి శనివారం ఉదయం ఆటోలో ఇద్దరు వచ్చారు. ఏం జరిగిందో ఏమో వారిద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవ జరిగింది. దీంతో ఆవేశంలో ఆమెపై రవిసుధా దాడిచేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆమె మృతి చెందుతుందని భావించి భయంతో తాను ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటనా స్థలాన్ని సంగం సిఐ రవినాయక్, చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చేజర్ల పోలీసులు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలేరమ్మతల్లి వేడుకల్లో కాకర్ల



**వింజమూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని యర్రబల్లిపాళెంలో వేంచే సియున్న పోలేరమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పాల్గొని పోలేరమ్మతల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాలువిరిగిన దుర్గంపాటి చిరంజీవిని పరామర్శించి 10వేల రూపాయలను అందజేశారు. మన్నెం మధు, బయపురెడ్డి రామకోటారెడ్డి, బయ పురెడ్డి కేశవులురెడ్డి, బయపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, గూడా నవీన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనలో స్వామి వారి అన్నప్రసాదానికి రూ.1,00,116 విరాళం

**పెంచలకోన(రాపూరు), ఆగష్టు26ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి అన్నదానానికి శనివారంఒక అజ్ఞాత భక్తుడు రూ.1,00,116 విరాళం అందజేసినట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డితెలిపారు. కోనకు వచ్చిన స్వామి భక్తులు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య అన్నదానానికి రూ.1,00,116 విరాళాన్ని పెరు చేప్పేందుకు ఇష్టపడని ఒక భక్తుడు ఆందజేసినట్లు ఆయన తెలిపారు.
.

## జీర్ణోద్ధరణ అనంతరం రామాలయం పునఃప్రారంభం



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బృందావనం కాలనీలో జీర్ణోద్ధరణ పనులు అనంతరం శ్రీరామ మందిరాన్ని శనివారం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి ప్రారంభించారు. ఎంతో పురాతనమైన ఈ మందిర జీర్ణోద్ధరణ పనులకు సర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కృష్ణకుమార్ బచ్చు 2 లక్షల 69 వేల రూపాయల నిధులను సమకూర్చారు. దీంతో పనులు అనంతరం పూర్తయిన ఈ మందిర నిర్మాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి అన్నదానం సత్రం, కార్యనిర్వహణాధికారి పరిపాలన భవనం సుమారు 75 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతుందని ఈ ఏడాది నవంబరులో దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అమరా బచ్చు ఆశయాలకు అనుగుణంగా ఆమె సోదరుడు కృష్ణకుమార్ బచ్చు విద్య, వైద్య, ఆధ్యాత్మిక రంగాలకు ట్రస్ట్‌నిధులు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్, మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన రాజుకు ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు దంపతులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అనాధ శరణాలయంలో 1997 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఎంతోమందికి అంత్యక్రియలు నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఆదరణ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి అభిమానికి కాంద్ర సతీష్‌నాయుడు ఆర్థిక సహాయం



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బో గోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన నందమూరి తారక రామారావు, బాలకృష్ణ వీరాభిమాని, అభిమాన సంఘం కావలి డివి జన్ అధ్యక్షులు భీమవరపు మధుకు శనివారం కాంద్ర యువనేస్తం వ్యవస్థాపకులు కాంద్ర సతీష్‌నాయుడు అనుచరులు 11 వేల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత కొంతకాలంగా భీమవరపు మధు విశ్వనాధరా వుపేటలోని స్వగృహంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండటంతో సమాచారం తెలుసుకు న్న కాంద్ర సతీష్‌నాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని తమ ద్వారా అందించినట్లు గిరిజ న జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి తెలిపారు. సతీష్‌నాయుడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో వున్న వారిని సొంత నిధుల నుండి ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంద్ర మల్లికార్జుననాయుడు, వేణుగోపాలనాయుడు, జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విశ్వమాత మథర్‌థెరిస్సాని ఆదర్శంగా తీసుకోవాలి



**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త** ఇతర దేశంలో జన్మించి భారతదేశ పౌరసత్వాన్ని స్వీకరించి ఎనలేని సేవలు చేసిన నోబెల్ బహుమతి గ్రహిత, విశ్వమాత మథర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవలందించాలని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి పట్టణంలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ నందు శనివారం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు సహకారంతో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో శనివారం మథం థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ మథర్‌థెరిస్సా 1910లో అల్జెనియా దేశంలో జన్మించి మొదటిగా భారతదేశానికి సందర్శికురాలుగా విచ్చేసి కలకత్తాలో మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థాపించడం జరిగిందన్నారు. నిష్కళమైన మనస్సుతో 45 సంవత్సరాలుగా చారిటీస్‌ని భారతదేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా వ్యాపింప చేయడం జరిగిందన్నారు. పేదలకు, రోగస్తులకు, అనాధలకు, మరణశయ్యపై వున్న వారికి ఎనలేని సేవలందించడంతో మన దేశంలో అందరి ప్రశంసలు పొందారన్నారు. ఆమె 1972లో పద్మ శ్రీ అవార్డు, 1979లో నెహ్రూ అవార్డు, 1980లో నోబెల్ శాంతి అవార్డు, భారతరత్న పురస్కారాలు అందుకున్నారన్నారు. ప్రార్ధించే పెదవులుకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మన భారతదేశంలో చేసిన సేవలు మరువలేనివన్నారు. 123 దేశాలలో 610 సంఘాలు కలిగి మిషనరీస్ ఆఫ్ చారిటీస్‌ను విస్తరింపజేసి 1997 సంవత్సరం సెప్టెంబరు 5వ తేది మృతి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ వినోద్‌బాబు,వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మొగల్ సలీంబేగ్, రాయపాటి దిలీప్‌కుమార్, యం.మాలకొండారెడ్డి, షేక్ ఖాదర్‌బి, అబ్దుల్ అలీం, రఫీ అహ్మద్, బి.ప్రసాదరావు, దామా మధుసూ దనరావు, గంగపట్నం సురేంద్ర, సోమిశెట్టి బ్రహ్మయ్య, రమేష్, వంటేరు మస్తానయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతంలో అట్లూరి సుబ్రహ్మణ్యం మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం రంగనాయకులపేట-11, నవీన్-11 మధ్య పోటీ సాగగా.. అందులో నవీన్ -11 జట్టు విజయం సాధించింది. ఈ జట్టులోకి క్రీడాకారుడు 23 పరుగులు చేసి జట్టు విజయానికి తోడ్పడడంతో నిర్వాహకులు ఆ క్రీడాకా రునికి అసోసియేషన్ తరపున షీల్డ్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరిబాబు, చక్రి, మౌలి, తదితరులు ఉన్నారు.

## సమస్యలపై ఏకరు పెడుతున్న ప్రజలు



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, అరాచకాలపై ఎక్కడికి వెళ్లినా ప్రజలు సమస్యలను వివరిస్తూనే ఉన్నారని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మోడేగుంట గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వచేస్త ఏయే పథకాలు అమలు చేస్తారో వారికి వివరించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పూలవర్షం కురిపించి గుమ్మడికాయలతో దిష్టి తీసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, వీరేంద్ర, టీడీపీ అధికార ప్రతినిధి కృష్ణచైతన్య, లేగుంటపాడు గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు దాసరి మురళి, శ్రీధర్ నాయుడు, సుబ్బానాయుడు, బాల రవి, నాటకరాణి వెంకట్, మస్తానయ్య, మహేష్, సాధిక్, సుధాకర్, మాజీ ఎంపీపీలు శ్రీకర్‌రెడ్డి, వెంకటరమణమ్మ, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోవూరులో ఓటరు చేతన్ మహాభియాన్



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు కోవూరులో శనివారం ఓటరు చేతన్ వమాభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కె. రాజేశ్వరి , జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్యలు 111, 117 పోలింగ్ బూత్‌లకు సంబంధించి కొత్తగా రిజిస్టర్ అయిన ఓటర్ల వివరాలు, తొలగించిన వారి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన డిగ్రీ విద్యార్థులు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఓటును రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. అనంతరం 143 బ్లాక్‌లో గడపగడపకు ఓటర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. రాష్ట్ర బీజేపీ లీగల్ సెల్ నాయకుడు రాజేంద్రప్రసాద్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కె. సుభాషిణి, నేతలు నగేష్, పెంచల్‌రెడ్డి, బాలకృష్ణ, రమణారెడ్డి, నారాయణరావు, తదితరులు ఉన్నారు.

## కోవూరు ఎస్సైగా రంగనాథ్ బాధ్యతల స్వీకరణ



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** కోవూరు నూతన ఎస్సైగా రంగనాథ్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాపూరులో ఎస్సైగా పని చేస్తున్న ఆయన ఇటీవల ఎస్పీ ఉత్తర్వుల మేరకు కోవూరుకు బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించి అనంతరం కోవూరు సీఐ రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిగి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కోవూరులో ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పీఎం కిసాన్ ఈకేవైసీకి రైతులు సహకరించాలి



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి పీఎం కిసాన్ ఈకేవైసీని 155 మంది రైతులు నమోదు చేసుకోలేదని, వారంతా ఈ నెల 29వ తేది లోగా ఈకేవైసీ నమోదు చేసుకుని సహకరించాలని అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు రైతుభరోసా కేంద్రంలో పీఎం కిసాన్ ఈకేవైసీకి సంబంధించి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా అనేక మంది రైతులు ఆధార్‌తో అనుసంధానం చేసుకోలేదని వారంతా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేదన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

## సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి



**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త- వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో నేను తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ప్రతి ఒక్కరు మీ ఓటును సైకిల్ గుర్తుకు వేసి నన్ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ ఇన్‌చార్జ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. శనివారం రూరల్ నియోజకవర్గం లోని 2వ డివిజను, గుడిపల్లిపాడు సెం టర్‌లో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భరంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఏ కార్యక్రమం చేపట్టినా ముందుగా మహిళల ఆశీర్వాదం తీసుకుంటానన్నారు. గడచిన 9ఏళ్ళుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా పార్టీలకు అతీతంగా నన్ను కాపాడుకుంటూ వస్తున్నారని శ్రీధర్‌రెడ్డన్నారు. ఆ కార్యక్రమంలో టీడీపీ మాజీ కార్పొరేటర్ మేకల రామ్మూర్తి, ఎం రామ్మోహన్‌రెడ్డి, ఎం అనిల్‌కుమార్, ఎం హరికృష్ణ, ఎం శ్రీధర్‌రెడ్డి, శ్రీకుమార్‌రెడ్డి, సీఎన్ శ్రీకాంత్‌రెడ్డి, కె సుధాకర్, బి శివరామయ్య, పి ప్రశాంత్‌రెడ్డి, పి అజయ్‌కుమార్‌రెడ్డి, జి నారాయణ, రవీంద్రరెడ్డి, ఆర్ రమేష్, చైతన్యరెడ్డి, దశయ్య, జగన్, సత్యంరాజు, ఎం సురేష్, మునెమ్మ, ఖాదర్‌బాషా, ఖాలేషా, హుస్సేన్, అజీజుల్లా, షఫి, శంకరయ్య, అంకబాబు, రాజేష్, కే రవి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేతలపై కేసులు పెట్టడం అమానుషం



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** జనసేన నేతలపైన కేసులు పెట్టడం అమానుషం అని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ విమర్శించారు. లీజు కాలం అయిపోయిన మినగల్లు ఇసుక రీచ్ నిర్వాహణ సరికాదని ప్రశ్నిస్తే మాపైన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కేసులు పెట్టించడం ఎంత వరకు సమంజిసమని ఆయన ప్రశ్నించారు. దోపిడి గురించి ప్రశ్నిస్తే పిచ్చివాళ్ళు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. మీ అనుచరుడు గ్రూపుల్ని వ్యక్తిగతంగా వాడుతున్నారని మా నాయకుడుపై కామెంట్ చేస్తే సహించేదిలేదని అన్నారు.కాలం చెల్లిన ఇసుక రీచ్‌లు నిత్యం పదిలక్షల దోపిడి చేస్తున్నాయని వారు ఆరోపించారు. అగ్ని ప్రమాదం జరిగితే తక్షణ సహాయం పదివేలు అందిచాలన్న విషయం మీకు గుర్తులేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఏ విషంయలో అన్యాయం జరిగినా జనసైనికులు పోరాటానికి సిద్ధపడతారని ,కేసులకు బయపడేది లేదని అన్నారు. జనసేన నాయకులు బద్దెపూడి సుధీర్, జనసైనికులు పాల్గొన్నారు.

## మేలుజాతి పశువుల ఉత్పత్తికై లేగదూడల పెంపకం చేపట్టండి



**జలదంకి, ఆగస్ట్26, ప్రభాతవార్తః** కృత్రిమగర్భధారణ ద్వార రైతులు మేలుజాతి పశువుల ఉత్పత్తికోసం లేగదూడల పెంపకంచేపట్టి ఆదాయాభివృద్ధిని పెంపొందించు కోవాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి సోమయ్య పిలుపునిచ్చాడు. శనివారం జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో లేగదూడల ప్రదర్శన నిర్వ హించారు. గ్రామసర్పంచ్ ఇండ్ల సుధాకర్ ప్రారంబించిన ఈప్రదర్శనలో డి.డి పాల్గొన్నారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు రాష్ట్రీయగోకుల్ మిషన్‌లో భాగంగ అమలుచేస్తున్న ఈకృత్రిమగర్భధారణపై అందరు అవగాహంపెంచుకోవాలని సూసించారు. అదే సమయంలో దూడలపోషణలో జాగ్రత్తలు, చూడి పశువుల పోషణలో జాగ్రత్తలు తెలుసుకోవాలని అన్నారు. కృత్రిమగర్భధారణ అందుబోటులో లేనివారు ముర్రజాతి మరియు ఒంగోలుజాతి కుర్రదూడలు, ఒంగోలుజాతి ఆబోతుదూడలు ఒక ఏడాదివయస్సు కలిగిన దూడలను 20వేలకు చింతలదేవి ఫారంనుంచి అందించడం జరుగుతుందని కావున రైతులు దగ్గరలోని పశువైద్యాదికారును సంప్రదించివివరాలను తెలుసుకోవాని చెప్పారు. ఉపసంచాలకులు రమేష్‌నాయక్ మాట్లా డుతు దూడలలోవచ్చు వ్యాధులు, జన్యుపాల ఆవశ్యకత, వాటికిసోకే అంటువ్యాధులు నివార ణ, మిశ్రమదాణ తయారి వంటివాటిని గూర్చి వివరించారు. అనంతరం మేలుజాతిదూడలను ఎంపికచేసి వాటి యజమానులకు బహుమతులు అందజేశారు. ఏలికపాములు మందును త్రాగించారు. ఈకార్యక్రమంలో గట్టుపల్లి పశువైద్యాదికారిణి సయ్యద్ దోహిషబ్నం, కొండాపురం వైద్యులు మహమ్మద్‌అలీ, కావలిసర్వాయపాళెం వైద్యులు వెంకటేశ్వరనాయక్, కావలి సహాయసంచాలకులు మంగేశ్వరరావు, కవిత, గోపాలమిత్రలు పోల్గొన్నారు.

## పంచాయితీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**కలిగిరి, ఆగష్టు26, ప్రభాతవార్త;** కంచాయితీలో పంచాయితీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేడితే అలాంటివారిపై చర్యలు తప్పవని కలిగిరి పంచాయితీ కార్యదర్సి చెంచుక్రిష్ణారెడ్డితెలిపారు. కలిగిరి పంచాయితీలో పంచాయితీ అనుమతులు లేకుండా కొందరు ఇళ్లనిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చిం దన్నారు. వారందరూ పంచాయితీ అనుమతులు పొందిన తరువాతనే ఇళ్లనిర్మాణాలు చేపట్టాల న్నారు. ఇ ప్పటికే నిర్మాణాలు చేపట్టినవారికి నోటీలసులు అందజేయడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్సి తెలిపారు.

## మాదిగల సంక్షేమ అభివృద్ధి డిమాండ్ల కరపత్రం విడుదల



**నెల్లూరుటౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మాదిగల సంక్షేమం అభివృద్ధి కోసం వివిధ డిమాండ్లతో కూడిన కరపత్రాలను మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు విడుదల చేశారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన ప్రాంగణంలో పది డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆయన లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలకు సంబంధించిన సంక్షేమ పథకాలు నిలుపుదల, మాదిగ యువతీ యువకులకు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు రాజకీయ రంగంలో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత లేకపోవడం, డప్పు కళాకారులు, చర్మకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై మన ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఈ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీయస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లాల సునీత, జిల్లా అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, నగర మహిళ అధ్యక్షురాలు పి.తులసి సర్వేపల్లి నియోజ కవర్గం ఇన్‌చార్జ్ కాకులూరు శీనయ్య మాదిగ, పొదలకూరు మండల అధ్యక్షులు తాళ్ళూరు ఏడుకొండలు మాదిగ, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు పృధ్వీ మాదిగ, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు పసు పులేటి పెంచలయ నరసయ్య, సీనియర్ నాయకులు సిద్ధవరపు పెంచలయ్య, తగరపు రమేష్, ఎం.సునీల్, పి.శ్యామల, కాకులూరు సుధాకర్, కాకులూరు తిరుపతమ్మ, కె.బన్ని, కటారి శివ, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణగోడను తక్షణం ఏర్పాటు చేయ్యాలి



**నెల్లూరు, ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక బాలాజీనగర్ అన్నపూర్ణఅపార్ట్‌మెంట్ సమీపంలోని బ్రిడ్జిపై తక్షణం రక్షణ గోడను ఏర్పాటుచేయ్యాలని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. శనివారం సంఘటనా ప్రాంతాన్ని ఆయన జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వివేలకరులతో మాట్లాడుతు ఈ ప్రాంతంలో బ్రిడ్జిపై సైడ్‌వాల్ లేకపోవటం వలన నగరం నుండి బాలాజీనగర్, ఏసీనగర్ వెల్లే ప్రయాణీకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రి వేళ మద్యం సేవిచేవారు ఇటుగా ప్రయాణిస్తే కాలువతో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. బ్రిడ్జి రక్షణ గోడ కూలిపోయి ఇన్ని రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోక పోవటం దారుణమన్నారు. ఈమేరకు కమిషర్‌కు వినతి ప్రతం కూడా సమరి ్పంచామన్నారు. అధికారులు స్పందించి వారం రోజుల్లో వాల్ నిర్మాణం ఏర్పాటు చేయకపోతే వారం తరువాత తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా రక్షణకోసం రక్షణగోడను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నాయకులు రేవంత్, సౌమ్య, కిషోర్, జీవన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కావలి ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవానికి మంత్రి రజనీని ఆహ్వానించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి ప్రాంతీయ వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యశాఖామాత్యులు విడదల రజనీని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆహ్వానించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వున్న మంత్రి విడదల రజనీని ఎమ్మెల్యే కలిసి ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ప్రస్తుతం కావలి ప్రాంతీయ వైద్యశాల ప్రాంగణం చాలా చిన్నదిగా వున్నందున పేద ప్రజలకు మెరుగైన వైద్యం, వసతులు కల్పించేందుకు అదనంగా 5 ఎకరాల స్థలం కేటాయించాలని మంత్రి రజనీని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మాదిగల సంక్షేమం, అభివృద్ధే మన ఎమ్మార్పీయస్ లక్ష్యం




**నెల్లూరుటౌన్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మాదిగల సంక్షేమం మన ఎమ్మార్పీయస్ ప్రధాన లక్ష్యమని మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో మాదిగ జాతి అభివృద్ధి కోసం ప్రాంగణంలో 10 డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆయన లాంఛనంగా విడుదల చేశారు. అనంతరం కండువా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలను ఎ, బి, సి, డి వర్గీకరణను తక్షణమే చేపట్టాలని, నెల్లూరు జిల్లాలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ భవనం, లైబ్రరీ, స్టడీ సర్కిల్ పున: ప్రారంభం చేయాలని, జిల్లాలో భారత మాజీ ఉప ప్రధాని డా॥ బాబు జగ్జీవన్‌రామ్ భవనమునకు స్థలం కేటాయించి భవనమును జిల్లా కేంద్రంలో నిర్మించాలన్నారు. డప్పు కళాకారులకు రూ.5వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో చెప్పులు కుట్టుకునే మాదిగలకు దుకాణ సముదాయాలు నిర్మించాలన్నారు. ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు, మాదిగ జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో ప్రధాన్యత కల్పించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే డిమాండ్లు ఒప్పుకుని మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇస్తారో ఆ పార్టీకి మాదిగలందరూ కట్టుబడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీయస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లాల సునీత, జిల్లా అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు మాదిగ, సర్వేపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కాకులూరు శీనయ్య మాదిగ, పొదలకూరు మండల అధ్యక్షులు తాళ్ళూరు ఏడుకొండలు మాదిగ, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు పృధ్వీ మాదిగ, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు పసుపులేటి పెంచలయనరసయ్య, సీనియర్ నాయకులు సిద్ధవరపు పెంచలయ్య, తగరపు రమేష్, ఎం.సునీల్, పి.శ్యామల, కాకులూరు సుధాకర్, కాకులూరు తిరుపతమ్మ, కె.బన్ని, కటారి శివ, పైడుపట్ల వెంకటేశ్వర్లు, పి.తులసి తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో అభివృద్ధి శూన్యం



**కోవూరు , ఆగస్టు26 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో గత నాలుగేళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలు శూన్యమని, గతంలో తన తండ్రి చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవని టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలో తెలుగుదేశం పార్టీతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యమని ఇప్పటికే ప్రజలు తీర్మానించుకున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలో మాఫియాలమయం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పటికే ఆ విషయాన్ని ప్రజలు పూర్తిగా తెలుసుకున్నారన్నారు. దౌర్జన్యం చేయడం, దోచుకోవడం తప్ప ఈ ప్రభుత్వంలో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రస్తుతం రాష్టం కరెంటు కోతలతో అల్లాడిపోతుందన్నారు. కరెంటు చార్జీలను తమ ఇష్టానుసారంగా పెంచడమే కాకుండా గత ప్రభుత్వానికి సంబంధించి ట్రూఅప్ చార్జీల పేరిట భారీ మోసానికి ఈ ప్రభుత్వం తెర తీసిందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ చార్జీలు పెంచకుండా కోతలు లేని విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమం సందర్భంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు స్వాగతం పలుకుతూ సమస్యలను చెప్పడం తమకెంతో బాధగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, వీరేంద్ర, టీడీపీ అధికార ప్రతినిధి కృష్ణచైతన్య, లేగుంటపాడు గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు దాసరి మురళి, శ్రీధర్ నాయుడు, సుబ్బానాయుడు, బాలరవి, నాటకరాణి వెంకట్, మస్తానయ్య, మహేష్, సాధిక్, సుధాకర్, మాజీ ఎంపీపీలు శ్రీకర్‌రెడ్డి, వెంకటరమణమ్మ, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విజయవంతంగా 3500 దంత శస్త్రచికిత్స




**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** ఓరల్ మాక్సిల్లోఫేషియల్ సర్జరీ విభాగంలో 3500 దంత సంబంధిత శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్, ఆ ఆసుపత్రి ఏజీఎం సిహెచ్ భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా నారాయణ దంత వైద్య కళాశాలలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, నోటిలో గడ్డలు, పుట్టుకతో వచ్చే ముఖ, దంత సమస్యలకు శస్త్రచికిత్సలను అత్యంత అత్యాధునిక పద్ధతుల్లో సురక్షితంగా చేయగల సామర్ధ్యం ఉన్న ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ విభాగం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. దవడ ఎముకలు విరగడం, నోటి క్యాన్సర్ గడ్డలు, పిల్లలకు గ్రహణ శూల, గ్రహణ మొర్రి కూడా విజయవంతంగా చేస్తామన్నారు. ఎగుడు దిగుడు, చిగుళ్ళ వ్యాధి, కట్టుడు, పిప్పి పళ్ల చికిత్సలే కాకుండా అన్ని దంత సంబంధిత వ్యాధులను సైతం పూర్తిస్థాయిలో వైద్యం అందించే ఏకైక వైద్యశాల నారాయణ దంత వైద్యశాలని వారు అన్నారు. మహా నగరాల్లో ఉన్న దంత వైద్య పరికరాలు సైతం నారాయణలో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఈ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో డాక్టర్లు సత్యకుమార్, నువ్వుల శివకుమార్, కోఆర్డినేటర్ కెవి సునీల్‌కుమార్, ఓరల్ సర్జరీ వైద్య నిపుణులు రాజశేఖర్, కె శ్రీధర్‌రెడ్డి, రమేష్‌బాబు, హరిప్రియ, ఏఒయు అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపూసకు అతి క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం




**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియోలాజికల్ మానిటరింగ్ సిస్టమ్‌తో వెన్నుపూసకు సంబంధించిన అతి క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు నారాయణ ఆసుపత్రి ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్ఎ సాయికిరణ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నారాయణ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశంలో వివరాలను వారు వెల్లడించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం, గోవిందరెడ్డిపాళెంకి చెందిన సుప్రియ, అన్నమయ్య జిల్లా కలకాడు మండలం, కోనపగారిపల్లెకు చెందిన ఉమాదేవిలు గత కొద్దికాలంగా మెడనొప్పి, చేతులు, కాళ్ళు తిమ్మిర్లుతో బాధపడుతూ చికిత్స కోసం ఇక్కడకు వచ్చానన్నారు. న్యూరోసర్జన్ సాయికిరణ్ వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేసి వెన్నుపూసకు సంబంధించిన క్లిష్టమైన బాసిలర్ ఇన్‌వాజినేషన్ వలన నరాలపైన ఒత్తిడి కారణంగా నొప్పులు వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఒత్తిడికి కారణమైన ఎముకను ట్రాన్స్ ఓరల్ ఒడంటాయాడెక్టమి, ఆక్సిపిటో సర్వైకల్ ఫ్యూషన్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఎంతో జటిలమైన వెన్నుపూసకు దగ్గరగా ఉన్న రక్తనాళాలు, ఎముక చాలా కీలకమైన స్థానంలో ఉండడంతో ఆపరేషన్ సమయంలో ఏ మాత్రం అప్రమత్తంగా ఉన్నా వారికి కాళ్ళు, చేతులు చచ్చుబడే అవకాశం ఉండడంతో ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజి యోలాజికల్ మానిటరింగ్ సిస్టమ్ నిరంతర పర్యవేక్షణతో ఈ శస్త్రచికిత్సలను పూర్తి చేయగలిగామన్నారు. ఆపరేషన్లు పూర్తిగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో పూర్తిగా ఉచితంగా చేశామని వారు వివరించారు. ఈ సమావేశంలో వైద్యులు, అనిల్‌కుమార్, కృష్ణచైతన్య, పృథ్వీ, మెడికల్ సూపరింటెండెంట్ బి హరిప్రసాద్‌రెడ్డి, ఆ ఆసుపత్రి అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ సుప్రజ,ఏజీఎం ఎసి చంద్రశేఖర్‌రెడ్డి, రోగులు పాల్గొన్నారు.

## మెట్ట ప్రాంతం రైతుల అభివృద్ధికి కృషి చేయాలి



**సీతారామపురం ఆగస్టు 26 ప్రబాతవార్త** మెట్ట ప్రాంతం రైతుల అభివృద్ధికి కృషి చేయాలనిన సొసైటీ చైర్మన్ రామిశెట్టి తిరపతయ్యను మాజీ ఎంపిపి కల్లూరు జనార్ధన్‌రెడ్డి కోరారు. శనివారం స్ధానిక సొసైటీ కార్యాలయంలో రామిశెట్టి తిరపతయ్యకు శాలువాకప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కల్లూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలంలోని రైతుల అభివృద్ధికి కృషి చేస్తు వారికి సకాలంలో ఎరువులను రుణాలను అందించాలని కోరారు. అదే విధంగా రైతుల సమస్యలను ఉన్నతాధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలియజేసి నిధులను రాబట్టుకొని రైతులకు చేయూత నివ్వాలని అన్నారు.ఈకార్యక్రమంలో బాలయాపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పాణం చంద్రమౌళి,సీనియర్ వైసిపి నాయకులు తిరుమలరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, ధనార్జన తదితరులు పాల్గోన్నారు.

## ఐఐటి భువనేశ్వర్‌లో సీటు సాధించిన విశ్వసాయి విద్యార్థి



**నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** జనహిత వాత్సల్యలో ఉంటూ నగరంలోని స్థానిక విశ్వసాయి జూనయర్ కళాశాలలో చదుతున్న పోతురాజు సాయి భువేశ్వర్‌లోని కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహించే ఐఐటి లో బిటెక్ సీటు సాదించి సత్తా చాటాడు. జూనియర్ ఇంటర్,సీనియర్ ఇంటర్ చదువుతున్న సమయంలో నే 95శాతం మారు ్కలు సాదించి జెయిిి లో ఉత్తమ ఫలితాలు సాధించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 23 ప్రతిష్టాత్మకమైన ఐఐటిల్లో ఒకటైన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో బిటెక్ 4 సంత్సరాల కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించి కళాశాలలో చేరాడు. ఈ సందర్బంగా విద్యార్థి సాయి మాట్లాడుతు విశ్వసాయిలో తమకు ఉత్తమమైన విద్యను అందించటం ద్వారానే ఇంతటి ప్రతిభ కనపరచటం జరిగిందన్నారు. అలాగే తనపై ప్రత్యేక శ్రద్దతో బాగా చదివేందుకు ప్రోత్సహించిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సత్యనారాయణ ప్రోత్సాహం మరువలేనిదన్నారు. తనను ప్రేమానురాగాలతో పెంచి పెద్దచేసిన జనహిత వాత్సల్యకు రుణపడి ఉంటామని స్పష్టంచేశారు. అనంతరం విశ్వసాయి విద్యాసంస్థల అదినేత సత్యనారాయణ మాట్లాడుతు తమ విద్యార్థి ఐఐటి కి ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. సాయికి భవిష్యత్‌లో అన్నీ విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## తొలగించిన ఓటర్లపై రీ వెరిఫికేషన్


**ఉదయగిరి ఆగష్టు 26 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయంలో సివిల్ సప్లయ్ విజిలెన్స్ డిప్యూటి కలెక్టర్ ఎం.వి సుధాకర్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈకార్య క్రమంలో ఆయన మాట్లాడుతు ఉదయగిరి తహసిల్దారు కార్యాలయంలో డేటా ఆపరేటర్లు తొలగించిన ఓట్లపై రీ వెరిఫికేషన్ చేయవలసిందిగా సూచించారు. నియోజకవర్గంలోని 8 మండలాలలో 669 ఓట్లు వివిధ కారణాల చేత తొలగించబడ్డాయని అన్నారు. అయితే అవి సక్రమంగా జరిగాయా లేదా అన్న దానిపై ఈసర్వే వెరిఫికేషన్ ప్రారంభించామని అన్నారు. మండలాల వారిగా తొలగించబడ్డ ఓటర్ల జాబితా 6-1-22 నుండి నేటి వరకు వివరాలు తెలుపుతు సీతారామపురం 654,ఉదయగిరి 1627, వరికుంటపాడు,189,దుత్తలూరు 373, వింజమూరు 1109, కొండాపురం 193, కలిగిరి 435, జలదంకి 1489 ఓట్లు నియోజకవర్గం మొత్తం మీద తొలగించబడ్డాయని తెలిపారు. ఓట్లు తొలగించబడ్డవారు రీ వెరిపెకిన్‌లో డిఎస్‌సి అందించి ఫారం 7 ప్రకారం నివేదిక ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారని తెలిపారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిష్పక్షపాతంగా రి వెరిఫికేషన్ చేసి ఆగష్టు నెల 29 వ తేది తుది జాబితా జిల్లా ఎన్నికల అదికారికి సమర్పిస్తామని అన్నారు.

## బాల్య వివాహాలు చట్టవ్యతిరేకం



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్య తెలిపారు. బోగోలు మండలంలోని ముంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాల్య వివాహాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, దుష్పరిణామాలపై ఆడ పిల్లలు అవగాహన కలిగి వుండాలన్నారు. బాల్య వివాహాలు నిరోధానికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్థాయిలో పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు అప్రమత్తంగా వుండాలన్నారు. బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని ఆ విధమైన వివాహాలు జరిపితే జరిపించిన మతపెద్దలతో పాటు వివాహానికి హాజరైన పెద్దలు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి, మహిళా సంరక్షణ కార్యదర్శి సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం గిరిప్రదక్షిణకు కావలి నుండి ఆర్టీసి ప్రత్యేక బస్సు



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్ధం కావలి ఆర్టీసి డిపో నుండి ప్రత్యేక బస్సును నడుపుతున్నామని ఎపిఎస్‌ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. రద్దీ ఎక్కువగా వుంటే మరో బస్సును కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆగస్టు 30వ తేది ఉదయం 8 గంటలకు కావలి డిపో నుండి బస్సు బయలుదేరి రాత్రికి అరుణాచలం చేరుతుందని తెలిపారు. గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి ఆగస్టు 31వ తేది సాయంత్రానికి కావలికి బస్సు చేరుకుంటుందని తెలిపారు. ఈ సర్వీసులకు సీట్ల రిజర్వేషన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికులు ముందుగా రిజర్వేషన్ చేయించుకొని సుఖంగా ప్రయాణించాలని ఆయన కోరారు.

## నృసింహుని సన్నిదిలో ఎమ్మెల్యే ఆనం పూజలు



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు26ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారిని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. కోనకు వచ్చిన ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారి సన్నిదిలో ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామి స్వామి వారి ఆస్థాన మండపంలో వేదపండితులు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఈయన వెంట ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది, పలువురు నాయకులు వున్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు26 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించివేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులుస్వామి వారిని దర్శించుకోని పూజలునిర్వహించారు.పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఇఓ జనార్ధన్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## నేటి యువతకు మథర్ థెరిస్సా స్ఫూర్తి ప్రధాత



**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త** నేటి యువతకు నోబెల్ అవార్డు గ్రహీత మథర్ థెరిస్సా స్ఫూర్తి ప్రధాత అని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. కావలిలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మథర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మథర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడారు. మానవత్వం పరిమళించిన మహోన్నత సేవామూర్తి మథర్‌థెరిస్సా అన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఎంతో మంది కష్టాలను తన కష్టాలుగా భావించి వారిని ఆదుకొని తన సేవాతత్పరతను చాటిచెప్పారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ మథర్‌థెరిస్సా చూపిన సేవా మార్గాన్ని ప్రతి విద్యార్థి అనుసరించి సమాజంలోని పేదలను, అనాధలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు, సుజల, అన్ని విభాగాలధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణానికి విరాళం



**కందుకూరు,ఆగస్టు26,ప్రభాతవార్త** శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణం కొరకు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అంకమ్మతల్లి భక్తులు కలిసి ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 7న అమ్మవారి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా పున:నిర్మాణం కొరకు శనివారం కట్టా శ్రీనివాసులు ధర్మపత్ని బాలనాగమణి రూ.5,116లు అలాగే రాజా భవీన్ రూ.5,116లు అమ్మవారికి భక్తితో కానుకగా సమర్పించారు. కొడాలి కోటేశ్వరరావు,మాదాల మాల్యాద్రి,గాండ్ల శ్రీను,ఆవుల మాధవరావు పాల్గొన్నారు.ఇప్పటివరకు విరాళాలు అందించిన దాతలందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు.సెప్టెంబర్ 7వ తేదీన అంకమ్మతల్లి పున:ప్రతిష్ట కార్యక్రమం అన్నప్రసాద వితరణ జరుగుకు భక్తులు తమ శక్తి కొలది కానుకలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో.కందుకూరు పట్టణ గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణంలో భాగంగా శనివారం కందుకూరు పట్టణ వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో తోకల కృష్ణారావు ధర్మపత్ని నిర్మల రూ.25,116లను కమిటీ సభ్యులు సూరం వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో జెనెక్స్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక హరినాధపురం జెనెక్స్‌విజన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్నీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. బిఎస్సీ విభాగంలో పి.జ్యోతి 9.67 జిపిఏ, సిహెచ్.మంజుల 9.66 జిపిఏ సాదించి సత్తా చాటారు. బికాం విభాగంలో పి.ప్రవీణ 9.50 జిపిఏ, ఎం.ప్రసూనాంబ9.32 , బివి.నిఖిల్ 9.12 సాధించారు. అలాగే బిబిఏ విభాగంలో జి.మానస 9.35, పి.లిఖిత9.32 సాదించి ప్రతిభ కనపరిచారు. ఈ సందర్బంగా ర్యాంకులు సాదించిన విద్యార్దులకు శనివారం స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్లు ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు మాట్లాడుతు తమ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అనీ ్న విభాగాలో ్ల ప్రతిభ కనపరచటం సంతోషంగా ఉందన్నారు. అలాగే 100కి పైగా విద్యార్థులు 9 కంటే ఎక్కువ జిపిఏని సొంతం చేసుకోవటం జరిగిందన్నారు. ఒత్తిడి లేని విద్యను విద్యార్థులకు అందిస్తూ, నూతన సాంకేతికతో విద్యాబోధన చేయటం ద్వారా ఇంతటి ఉత్తమ ఫలి తాలు సాదించగలిగామన్నారు. విద్యార్థు తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్దులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే.అనిల్ కుమార్, అద్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.